ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి





# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 15 మార్చి 2026 | Sunday 15 march 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 27 సంచిక: 309 | Vol.No 27 Issue No .309 | www.visionandhra.in







# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

- కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు
- సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన



హైదరాబాద్,మార్చి14 : తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్టిబ్యూట్రర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో మిగతా 2లో..

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

- గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విమర్శలు



గౌహతి,మార్చి14 :మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్–మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. మిగతా 2లో..

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ



కరీంనగర్,మార్చి14 :కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. మిగతా 2లో..

# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భివష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి,
- నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు,
- 22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం,
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు



సిద్దిపేట,మార్చి14 : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా మిగతా 2లో..

# టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

- డిజిటల్ ఎకానమికి సాంకేతిక సహకారం
- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ



హైదరాబాద్,మార్చి14 :టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ మిగతా 2లో..

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

- దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం
- పజాసేవకోసం రాజకీయాల్లోకి రాక
- భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం
- ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో సీతక్క



న్యూఢిల్లీ,మార్చి14 : బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ మిగతా 2లో..

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

- 50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు,
- సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



తిరువనంతపురం,మార్చి14 : 50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం మిగతా 2లో..

# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

- మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా
- అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి



హైదరాబాద్,మార్చి14 : తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను మిగతా 2లో..

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

- గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయం
- గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని



పాడేరు,మార్చి14 :ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణెళి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం మిగతా 2లో..

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకు ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్




విజయవాడ,మార్చి14 :రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ మిగతా 2లో..

# భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

- హర్మ్యూజ్ దాటి భారత్ వైపు రాక
- ఇరాన్ సహకారంతో సురక్షితంగా నౌకాయానం
- వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం




న్యూఢిల్లీ,మార్చి14 : భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన మిగతా 2లో..

## శబరిమలలో మహిళలకు ప్రవేశం

తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

## భారత్‌కు మరో రెండు ఎల్పీజి నౌకలు

నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

### అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం , వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

### టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'టీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

### తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

(సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ? గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని? సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన జనీబీసాబీనీసా సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు


రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రి÷నైరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్ల మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టెజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷-లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ



నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్ధం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాల టీటలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్‌ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఎలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పొత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చున్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా.. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్యగోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినియోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు.

# నిరుపేదలకు అండగా 'లైఫ్ లైన్ ఫౌండేషన్'

## రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ

ఖమ్మం మార్చి 14 (విజన్ ఆంధ్ర)పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని నిరుపేద కుటుంబాలకు లైఫ్ లైన్ ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకుంది. నగరంలోని 14వ డివిజన్ పరిధిలో ఉన్న గొల్లగూడెం మరియు రాజన్నపేట కాలనీలలో నివసిస్తున్న నిరుపేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీమియా మాట్లాడుతూ, పండుగ వేళ ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో తమ సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్లు షేక్ నజీరుద్దీన్, షేక్ గౌస్ మియా, షేక్ నజీర్, షేక్ కన్నం సాహెబ్, షేక్ చిన్న జానీ మియా, షేక్ షరీఫ్, ఇమామ్, మదర్ సాహెబ్, జానిమియా తదితరులు పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. తమకు రేషన్ కిట్లు అందజేసినందుకు కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.







# బీసీలు ఐక్యంగా రాజ్యాధికార దిశగా సాగాలి

## గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి కృష్ణారావు

ఖమ్మం మార్చి 14 (విజన్ ఆంధ్ర) ఖమ్మం నగరంలో శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి కృష్ణారావు హాజరై మాట్లాడారు . సమాజంలో బీసీలు అనగా దొక్కబడుతున్నారని ఇప్పటికైనా మేల్కొని బీసీలు అంతా ఐక్యమై రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లేషన్ సభలో ఇచ్చిన హామీ అయిన బీసీ 42% రిజర్వేషన్ ను వెంటనే అమలు చేసి షెడ్యూల్ నైన్ (9) లో పొందుపరిచి చట్టబద్రత కల్పించాలని అలాగే బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ను ఏర్పాటు చేసి సామాజిక , ఆర్థిక , రాజకీయ , విద్య , వైద్య మరియు ఉద్యోగ రంగాలలో బీసీ అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడి బీసీ బిడ్డలకు ముందు తరాల భవిష్యత్తును అందించాలని కోరారు . అలాగే లిమార్చ్ 15న జరిగే ఫీజు పోరు దీక్ష ను జయప్రదంలి చేయాలని పిలుపునిచ్చారు . సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మారుతి ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షులు నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వర చారి , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు మక్కల



వెంకన్న , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాసాల సతీష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి చిన్నం శెట్టి వెంకట రామకృష్ణ , కోశాధికారి గునిగంటి వీరన్న , జిల్లా కార్యదర్శి కుందారపు సుధాకర్ , ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు వెంకన్న బాబు , సత్తుపల్లి కాంసెన్సీ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు . కొండలరావు సత్తుపల్లి మండలం , మణికంఠ వేంసూరు మండలం , శీను పెనుబల్లి మండలం , మురళి కల్లూరు మండలం , శ్రీనివాసరావు తల్లాడ మండలం వారిగా ఎన్నుకున్నారు .

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం



హైదరాబాద్, మార్చి 15రాబోయే మార్చి 27న జరిగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోతో పాటు ఆలయ అర్చకుల బృందం ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక వేడుక అని ఆలయ అధికారులు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి, భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో భద్రాచలం ఆలయం ఈవో దామోదర్, ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీనివాస రామానుజం, రామాయణం పారాయణుడు అంతర్వేది కృష్ణమాచార్య, ఏఈఓ భవానీ రామకృష్ణలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో ఖమ్మం ఎంపీకి చోటు



ఖమ్మం బ్యూరో మార్చ్ 14 (విజన్ ఆంధ్ర)ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి అంతర్జాతీయ పార్లమెంటరీ స్థాయిలో కీలక బాధ్యత దక్కింది. భారత్-స్విట్జర్లాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యుడిగా ఆయనను లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ప్రస్తుత 18వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత్ మరియు స్విట్జర్లాండ్ దేశాల మధ్య పార్లమెంటరీ స్నేహ సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ కాన్ఫరెన్స్ నుంచి ఎంపీ రఘురాం రెడ్డికి అధికారికంగా సమాచారం పంపించారు. ఈ గ్రూప్ ద్వారా రెండు దేశాల పార్లమెంటరీ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారుకీలక బాధ్యత పట్ల పలువురి హర్షం. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి ఈ అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో సభ్యత్వం లభించడం పట్ల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


# పదవతరగతి మొదటి పరీక్ష ప్రశాంతం

జన్నారం, మార్చ్ 14 (విజన్ ఆంధ్ర) : పదవ తరగ తి మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎంఇ ఓ విజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో భాగంగా జన్నారం మండలకేంద్రంలోని జిల్లా పరి షత్ సెకండరీ (బాలుర) పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ (బాలికల) పాఠశాల అదేవిధంగా రాఘ వేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలలో శనివారంరోజున జరిగిన పదవతరగతి మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండలంలో మొత్తం 651 మంది పదవతరగతి విద్యార్థుల గాను ఒక విద్యార్థి పరీక్ష

కు గైర్హాజరు అయ్యారని ఎంఇఓ విజయ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు సమయం ప్రకారం పరీక్ష

కేంద్రానికి వచ్చి భయాందోళనకు గురికాకుండా పరీ క్షలు రాయాలని సూచించారు.

# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్



ఖమ్మం మార్చ్ 14 (విజన్ ఆంధ్ర)పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 98 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బందోబస్తు పరిశీలించేందుకు శనివారం నగరంలోని +నూ శాంతి నగర్ మోంట్‌ఫోర్ట్ ఎయిడెడ్ స్కూల్,+నూ రాజేంద్ర నగర్, +నూ నయాబజార్ పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 దీమీూ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో ముసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.


# గ్రామ మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకర్లకు నగదు పారితోషికం

## సిద్ధులూరు పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

## మండల స్థాయి విద్యార్థికి 11,000

## గ్రామస్థాయి విద్యార్థికి 5000

## సిద్ధులూరు విద్యార్థులకు సర్పంచ్ ఎం శ్రీనివాస్ వరాల జల్లు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 14 (విజన్ ఆంధ్ర) : చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం ఆదరణ లభిస్తుందని సిద్ధులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా పోటీ తత్వంతో చదవాలని సర్పంచ్ సూచించారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల సిద్దులూరు గ్రామంలో సర్పంచ్ ఎం శ్రీనివాస్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. సిద్ధులూరు విద్యార్థులను చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు నగదు ప్రోత్సాహకం అందజేయనున్నానని ఆయన స్పష్టం చేశారు. నా సర్పంచ్ పదవీకాలం పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహం అందజేస్తానని హామీ ఇచ్చారు. సిద్ధులూరు పదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 11,000 గ్రామస్థాయి స్థాయి విద్యార్థులకు 5000 రూపాయలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు నగదు ప్రోత్సాహం దోహదం చేస్తుందని ఆయన ఆకాంక్షించారు. 2025-26 అకాడమిక్ పదవ తరగతి విద్యార్థులు రాబోవు విద్యా సంవత్సరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్ సమక్షంలో పదవి తరగతిలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే అలవాటుగా మార్చుకున్న సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం. శ్రీనివాస్ అభినందనీయుడని ఎంపిడిఓ కొనియాడారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా రాయాలని ఆయన సూచించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# గ్రామ పంచాయతీ ప్రజల ఆరోగ్య అభివృద్ధికి నర్సరీ పెంపకం కీలకం

## బేధాలపాడు సర్పంచ్ సునీత మహేష్



జూలూరుపాడు మార్చి 15 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామపంచాయతీ లో సర్పంచ్ సునీత నర్సరీ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వేసవికాలంలో ఎండల ప్రభావం నర్సరీ పై పడకుండా తగు జాగ్రత్త తీసుకున్నారు. గ్రీన్ నెట్ ను దగ్గరుండి మల్టీపర్పస్ కార్మికుల చే మన్యం సేవకులు కలిసి నర్సరీ పై కప్పు గా లాగారు. కార్యక్రమంలో పనులు నిర్వహించారు. పనులలో గ్రామ సర్పంచ్ గుగులోతు సునీత మహేష్ మల్టీపర్పస్ కార్యకర్తలు ఉప్పనపల్లి నరేష్ మల్కం నరసింహారావు మన్యం సేవకుడు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు మార్చి 14 విజన్ ఆంధ్ర నేటి నుండి జరుగబోయే 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న వైరా నియోజక వర్గ విద్యార్థినీ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తో పాటు తమ ఆశీస్సులు తెలిపిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి. క్రమశిక్షణతో చదివి, పట్టుదలతో రాణించి మీ లక్ష్యాలను చేరుకోవాలిపరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధించి, మీ తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూన్నాము. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించాలని, మీరు అద్భుతమైన మార్కులతో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోగలరు. 10వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ,విద్యా శాఖ అధికారి రాజు

కామారెడ్డి బ్యూరో మార్చ్14(విజన్ఆంధ్ర): శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని విద్యా శాఖ అధికారి తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని . 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# మానవహారం కరిక్రమం నిర్వహించిన శాంతినీకేతన్ విద్యానిలయం



విజన్ ఆంధ్ర : కుంటాల మార్చ్ 14కుంటాల మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యానిలయంలో ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల కారణంగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచంలో శాంతి నెలకొనాలని, యుద్ధాలు ఆగాలని కోరుతూ మానవహారం ఏర్పరచి శాంతి సందేశాన్ని ఇచ్చారు. "యుద్ధాలు మానవాళికి ప్రమాదకరం", "ప్రపంచంలో శాంతి నెలకొనాలి" వంటి నినాదాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్‌గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు యుద్ధాలను విరమించి శాంతి, స్నేహం మరియు సహకారం మార్గాన్ని అనుసరించాలని, యుద్ధాల వల్ల నిరహరాధ ప్రజలు, చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. సమస్యలను యుద్ధాల ద్వారా కాకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని డైరెక్టర్ ప్రవీణ్ అన్నారు.

# గ్యాస్ గోదాం తనిఖీ చేసిన తహసీల్దార్

### ఆడే కమల్ సింగ్ తహసీల్దార్ కుంటాల: ఎస్సై అశోక్



కుంటాల మార్చ్ 14, (విజన్ ఆంధ్ర): కుంటాల మండల కేంద్రంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆడే కమల్ సింగ్ కుంటాల ఎస్సై అశోక్ శ్రీ రాజా రాజేశ్వర గ్యాస్ ఏజెన్సీ లో తనిఖీలు చేశారు, మండల ప్రజలకు సరిపడే గ్యాస్ నిలువలు ఉన్నట్టు తహసీల్దార్ అన్నారు సోషల్ మీడియాలో వస్తున్నా పుకార్లు నమ్మి గంటల తరబడి గ్యాస్ బుకింగ్ చేస్కోవద్దని. బ్లాక్ లో అధికా దరాలకు ఎవరైనా విక్రఇస్తే సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ పేర్కొన్నారు

## నర్మెట విద్యాలయంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 14 మార్చి : సిద్ధిపేట జిల్లా కేంద్రంలో గలనంగు నూరు మండలంలోని నర్మేట గ్రామం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మి కంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. అన్నం, చిక్కుడుకాయ, టమాట పప్పు, రసం, పెరుగు లనుపరిశీలించారు. టమాటపప్పునాణ్యత మెరుగుపరచాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులకు కడుపునిండా తినే విధంగా ఆహారం వండాలని ఎస్ఓ కు సూచించారు. రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంటసరుకులుఅందించాలని భోజనం వసతి చదువు విషయంలోరాజిపడవద్దనివిద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లుకలగకుండాచూసుకోవాలని ఎస్ ఓ ను ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 14 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలో ఎం.జి.రోడ్డులో నున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తొలుత వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నా పత్రం డిస్ట్రిబ్యూషన్ తనిఖీ చేసి సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ వెంట డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రాలను వారి పశీలించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి14 మార్చి: సిద్ధిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నంగునూర్ మండలం రాజగోపాల్పేటగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి పరిశీలించారు. ఎస్ఎస్సి -2026బోర్డుమార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరింటెంట్ ను ఆదేశించారు. పరీక్ష గదులలో ఎలాంటి పుస్తకాలు, చార్ట్ లు, ఉండకూడదని ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

# పేరుకే ఆమె... పెత్తనం అయినది..

పదవి భార్యది... పెత్తనం భర్తది..
మహిళా ప్రజా ప్రతినిధి భర్తకే
ప్రోటోకాల్ ఎక్కువ..
వారిస్థానాల్లో పెత్తనం చెలాయిస్తున్న భర్తలు..
కౌన్సిలర్ మొదలు చైర్ పర్సన్ వరకు
ఇదే తంతు..
విధి నిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటున్న
అధికారులు..
అధికారుల పక్కన నిలబడి సమీక్షలు
నిర్వహించడానికి ఆయనకు ఉన్న
అధికారం ఏమిటి..?







సూర్యాపేట మార్చి 14 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీలలో చైర్‌పర్సన్‌లుగా భార్యలు ఎన్నికైనప్పటికీ, వారి భర్తలు తెరవెనుక ఉంటూ అధికారాలను చలాయిస్తున్నట్లు,అధికార కార్యకలాపాల్లో చురుకుగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. పట్టణ పాలన ప్రగతి ప్రణాళిక లో నిబంధనలు గాలికి ఎగురుతున్నాయి. అధికారికంగా ఎలాంటి సంబంధం లేని 'అన్యం' వ్యక్తులు క్షేత్రస్థాయిలో చక్రం తిప్పుతుంటే, ప్రభుత్వ యంత్రాంగం వారి వెంటే పరుగులు తీయడం విస్మయం కలిగిస్తోంది. ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి, ఆ 'నీడ' వ్యక్తి ఇచ్చే ఆదేశాలకు అధికారులు సలాం కొడుతూ విధులు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస నిబంధనలు కూడా పాటించకుండా అధికారులు కళ్లు మూసుకుని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కేలా సాగుతున్న ఈ 'నీడ' పాలనపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. చైర్మన్ పలు కార్యక్రమంలో లేకున్నా భర్త ప్రభుత్వ అధికారుల వాహనాల్లో ముందు కూర్చొని హుందా గా తిరుగుతున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే గత నాలుగు రోజుల క్రిందట 60 ఫీట్ల రోడ్డులో గల ఒక ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ అధికారులను,కార్మిక సిబ్బందిని పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసి వారితో ఎవరి మాట నేను వినను అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చి నేను చెప్పిందే వేదమని.. ఆదేశాలు జారీ చేస్తున్నారని.. అన్ని విషయాలు తనకే చెప్పాలని హుకుం జారీ చేస్తున్నారని, చైర్మన్ భర్త వారిని అనడంతో సతులకు బదులుగా పతులు విధుల్లో జోక్యం చేసుకోవడం ఏమిటని పలువురు అధికారులు,కార్మికులు గుసగుసలాడుతున్నారు. రాజకీయంగా మహిళలకు చేయూతనివ్వాలని అవకాశాలు కల్పించాలని 50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఆ లక్ష్యం కొన్ని చోట్ల పక్కదారి పడుతుంది. పదవుల్లో భార్యలు ఉన్నప్పటికీ భర్తలే స్థానిక సంస్థల పాలనలో పవర్ చూపిస్తున్నారు. దీంతో ప్రజాబలంతో గెలిచిన మహిళల ప్రజాప్రతినిధులు ఇంటికే పరిమితం అవుతుండగా భర్తలే పెత్తనం చలా ఇస్తున్నారు. చివరకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం వారి చేతుల మీదుగానే నడిపిస్తున్నారు. దీంతో మహిళలు రాజకీయంగా పదవుల్లో ఉన్న పాలనలో స్వతంత్రంగా వ్యవహరించలేక సతమతమవుతున్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ వాటర్ సప్లై, సిబ్బంది ఏ పనైనా మహిళ చైర్మన్ భర్త చెప్పిందే ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన పరిస్థితి ఉంది. వాస్తవానికి ఎన్నికైన చైర్మన్ స్థానికంగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉండగా చైర్మన్ భర్త చెప్పిందే కిందిస్థాయి ఉద్యోగులు చేయక తప్పడం లేదు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిధుల కేటాయింపులో కూడా అధికారులకు పతులు చెప్పిందే వేదం ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధులు సంతకాలకే పరిమితం అవుతున్నారు.ప్రజలు ఓటేసి ఎన్నుకున్నది ఒకరినైతే, అధికారం చలాయిస్తుంది మరొకరు. అసలు తాము ఓటు వేసింది ఎవరికి అనే అనుమానం కలుగుతుంది ప్రజలకు..జిల్లాలో కొంతమంది అధికారుల పక్కన కుర్చీలో దర్జాగా ఆసీనులైన మహిళా చైర్ పర్సన్,కౌన్సిలర్ భర్తలను ఉద్దేశించి జనంలోంచి వచ్చే సందేహాలు ఇవి. ఇలాంటి సందర్భాలు ఎన్నోసార్లు ప్రథమ పౌరురాలికి ఎదురవుతున్నాయి. ఆధిపత్య ధోరణితో భర్తో, తండ్రో, కుమారుడో, మరో కుటుంబ సభ్యుడో పెత్తనం సాగిస్తున్న తీరు మారడం లేదు.అధికారుల పక్కన నిలబడి సమీక్షలు నిర్వహించడానికి ఆయనకు ఉన్న అధికారం ఏమిటి..?మహిళా ప్రజాప్రతినిధుల విధుల నిర్వహణలో భర్తల పెత్తనం రాజ్యాంగ విరుద్ధమని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఇక రిజర్వేషన్ ఎందుకు ..?

మహిళలకు ఉన్న ప్రత్యేక రిజర్వేషన్ల కారణంగా అధికారం కోసం, ఇంట్లో ఉన్న తమ ఆడవారితో ఎన్నికల్లో పోటీ చేయిస్తున్నారు మగవారు. ఆ విధంగా పదవిలో నామమాత్రంగా మహిళలు ఉంటున్నారు. పెత్తనం మాత్రం మగవారు చేస్తున్నారు. వాళ్లు కూడా భర్తకు ఎదురు చెప్పలేని స్థితిలో బాధ్యతలను మగవారికే అప్పగిస్తున్నారు. ఇలా భర్తలే నిర్ణయాలు తీసుకోవడం, సమావేశాలకు హాజరవ్వడం వంటి సంఘటనలు పలుచోట్ల జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల ఉద్దేశం పక్కదారి పడుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ప్రతినిధి ఆమె..

వనితలకు పదవులు, రాజకీయాలు కొత్తే కావొచ్చు. ఇప్పటివరకు ఇంటి పనులకో, వ్యవసాయానికో పరిమితమై ఉండొచ్చు. పాలనానుభవం పెద్దగా లేకపోవచ్చు. అయితేనేం.! ప్రజా సమస్యలపై వారికీ అనుభవం ఉండే ఉంటుంది. ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధి ఆమె. అయినా సొంతింటి వారే బయటకు రాకుండా చిన్నబుచ్చుతుంటే ఎవరికీ చెప్పుకోలేకపోతున్నారు.

# నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలి..



సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర): నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని ప్రజాపాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా శ్లోక స్కూల్ సమీపంలో గల మున్సిపాలిటీ నర్సరీని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి మున్సిపల్ సిబ్బంది ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ నెల నుంచి ఇంటింటికి మున్సిపాలిటీ ద్వారా పూలు, పండ్ల మొక్కలు సరఫరా చేస్తామని అన్నారు.ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో పెంచుకోవాలని,ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె అన్నారు.మున్సిపాలిటీలో ప్రస్తుతం ఒక లక్ష 81 వేల మొక్కలు పెంచుతున్నామని, ఇంకా తొమ్మిది నర్సరీ లలో మూడు లక్షల వరకు మొక్కలను పెంచుతామని తెలిపారు.జూన్ నెలలో ప్రారంభమయ్యే వర్షాకాలంలో ఈ మొక్కలను ప్రజలకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టిపిఓ సోమయ్య,ఏఈ రాజిరెడ్డి, శివప్రసాద్,వసీమ్,తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిశానిర్దేశనంచేసేది కవిత్వమే

## ప్రముఖ కవి, రచయిత,కోడం పవన్ కుమార్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 14: సమాజంలో నెలకొన్న అసమానతలు, రుగ్మతలను రూపు మాపి, దిశానిర్దేశనం చేసేది కవిత్వమేనని ప్రముఖకవి రచయిత కోడం పవన్ కుమార్ అన్నారు. వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలోసిద్దిపేటలోజరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం సమాజంల నెలకొన్న అసహనం అత్యంత ప్రమాదకరమని దీనిని చక్కదిద్ది సవ్యమార్గంలో నడిపించేబాధ్యతను కవులు స్వీకరించాలని పాలకుల అపసవ్యధోరణులను నిర్మొహమాటంగా ప్రకటించే ధైర్యంసృజనకారులైన కవులకే ఉంటుందని తెలిపారు. సమాజంలోని వర్తమాన సామాజిక ఆర్థిక రాజకీయపరిస్థితులన్నీ కవుల రచనలలో ప్రస్ఫుటించాలని కోరారు. వెన్నెల సాహితి లాంటి ప్రజలపక్షం వహించే సంస్థలు చొరవ తీసుకోవటం అభినందనీయమన్నారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులకు సొప్పదండి విద్యాసాగర్ సౌజన్యంతో లోకకవి అందెశ్రీ ఉగాది పురస్కారాలుఅందజేశారు.

ఈకార్యక్రమంలోరెండుతెలుగు రాష్ట్రాల జిల్లాలనుండి హాజరైన వందమందికిపైగా కవులు పాల్గొన్నారు. కొండి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ బాధ్యులు పర్కపెల్లి యాదగిరి, మహమూద్ పాషా, అశోకరాజు, మహిపాల్, మహేందర్, ఉమాశంకర్, తిరుపతి, ఉప్పలపద్మ, యేసురాజు, సర్దార్ హుస్సేన్, విజయ, ఉమారాణి రాజిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వన నర్సరీ పెంపకం ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట 14 మార్చి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నంగూనూరు మండలంలోని నర్మేట గ్రామంలో గల పల్లె ప్రకృతి వన నర్సరీలో మొక్కల పెంపకం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ రోజు నర్సరీ నిర్వహణ పనులు, వీధి కుక్కల సర్వే మరియు వాక్సినేషన్ ప్రక్రియ గురించి ఆరా తీశారు. మునగ, గులాబీ, గన్నేరు, కానుగ, అడవి తంగేడు, మొక్కలను పరిశీలిస్తూ సహజ సిద్ధంగా లభించే ఎరువులను మాత్రమే వాడాలని మునగ మొక్కలను హాస్టల్, పాఠశాలలకు సప్లై చెయ్యాలని తెలిపారు. కానుగ మొక్కల పెంపకం పెంచాలని వీటి వలన వేసవిలో సైతం చల్లగా ఉంటుందని తెలిపారు. వేసవి కావున మొక్కలకు నీరు పెట్టాలని, నర్సరీలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే సీజన్ కు సంబంధించి సరిపడాలని మొక్కలు పెంచేందుకు మెటీరియల్ సమకూర్చుకోవాలని, గ్రామంలో పెట్టిన ప్రతి మొక్క బతకాలని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని ఆదేశించారు.

# శ్రీ మాత మనికేశ్వరమ్మ ఆలయంలో డిప్యూటీ మేయర్ ప్రత్యేక పూజలు



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 14 (విజన్ ఆంధ్ర ): శ్రీ మాత మానికేశ్వరి ఆలయంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ వీరన్నపేటలోని శ్రీ మాత మనికేశ్వరమ్మ ఆలయంలో ప్రతి నెల 2వ శనివారం నిర్వహించే అమ్మవారి పాదపూజ కార్యక్రమనికి హాజరై డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరి రాఘవేందర్, లీడర్ రఘు, ఆలయ కమిటీ నిర్వాహకులు మరేపల్లి వెంకట్ రాం రెడ్డి, మద్దూరి క్రిష్ణ, పుల్లరి మురళి, రాజు యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణలపై ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్

### ఆడే కమల్ సింగ్ తహసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్



కుంటాల విజన్ ఆంధ్ర మార్చ్ 14: కుంటాల మండల కేంద్రంలోని పలు గ్రామాలలో రేషన్ దుకాణాలను తహసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆడే కమల్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మండలంలోని ఓలా మరియు కుంటాల గ్రామాలలో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు పిఎఫ్ షాపులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ బియ్యం నిలువలను మరియు ధరల పట్టికను పరిశీలించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవాడు సన్నటి మెతుకు తినే విధంగా సన్న బియ్యం పంపిణీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమయానికి పంపిణీ చేయాలని పంపిణీ సమయంలో నిర్లక్ష్యం వహిస్తే నిత్యవసర సరుకుల చట్టం 1955 అండర్ సెక్షన్ 6(ఏ) ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని మండలంలోని రేషన్ డీలర్లకు తాసిల్దార్ ఆడే కమల్ సింగ్ హెచ్చరించారు.

# గృహ కార్మికులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలి..




సూర్యాపేట మార్చి 14(విజన్ ఆంధ్ర): గృహ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం కావాలని గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కాస అనసూర్య ప్రభుత్వని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 స్కూలు వద్ద పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షలకు పైగా గృహ కార్మికులు ఉండగా,సూర్యాపేటలోనే 2వేల మంది గృహ కార్మికులు ఉన్నారని తెలిపారు. గృహ కార్మికులు ఇళ్లలో పనిచేసే సమయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మహిళలు శారీరక, లైంగిక వేదింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.వారికి సరైన జీతం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం గృహ కార్మికులు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డ్స్ ను పంపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నీలిమ, ఉపాధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, సెక్రటరీ నిమ్మల దివ్య, జాయింట్ సెక్రెటరీ ఎన్ లక్ష్మి, కోశాధికారి ఎన్ భావన, గృహ కార్మిక సభ్యులు నిర్మల, జానకి,అరుణ,ఉప్పమ్మ, ప్రసన్న, ప్రమీల,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు,

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం , మార్చి -14 ( విజన్ ఆంధ్ర ): జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్ నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూలి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చాలని, పటిష్ట నిఘా ఉండాలని,సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 16 వేల 962 విద్యార్థులకు గాను మొత్తం 16 వేల 941 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ జిల్లాలో 99.74% హాజరు



కొత్తగూడెం బ్యూరో మార్చి 15(విజన్ ఆంధ్ర ): జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాల పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి వసతి తదితర ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో మొత్తం 12,740 మంది నమోదు కాగా, 12,701 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 99.74గా నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి) అమలులో ఉందని కలెక్టర్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కల్లూరు, మార్చి 14 (విజన్ ఆంధ్ర ) : కల్లూరు మండలం పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయితీ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి,కార్యదర్శి కందాల రాజు తో కలిసి ఎన్టీఆర్ కాలనీ లో విస్తృతగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైన్ వ్యవస్థను పరిశీలించి, శానిటేషన్ సిబ్బంది కాల్వలను శుభ్రపరిచటం,పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చెప్పడతాము అని పేర్కొన్నారు. త్రాగునీటి సమస్యలు,పారిశుద్ధ్యంపై త్వరలో పరిస్కారం మార్గం చూపుతామని తెలిపారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని పరిసరాల పరిశుభ్రత బాధ్యత అందరిదని గుర్తు చేశార

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



జన్నారం, మార్చ్14 (విజన్ ఆంధ్ర) : ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నా రు. జన్నారం మండలకేంద్రంలోని జామా మసిద్ లో శనివారం రోజున రంజాన్ మాసం సందర్భంగా పోనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పా ల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ ఉమర్ షరీఫ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ము స్లిం మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొ న్నారు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ తనిఖీ..

సాయి కృష్ణ థియేటర్ సమీపంలో ఎస్సార్ డిజె స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఏరియా, ఇప్పలోళ్ళ కాలనీ, గొల్ల బండ తాండ పర్యటించిన డిప్యూటీ మేయర్

### - సీసీ రోడ్స్,అండర్ డ్రైనేజీ, కాల్వట్స్, విద్యుత్ సమస్యలు గుర్తింపు



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 14 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా 11వ డివిజన్‌లలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి శనివారం పర్యటించారు . డివిజన్ పరిధిలోని పాలిటెక్నిక్ ,ఇప్పలోళ్ళ కాలనీ ,గొల్లపూడి తాండా గిండ్రిగడ్డ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పర్యటించి పలు సమస్యలపై ఆరా తీశారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు,అండర్ డ్రైనేజీ,విద్యుత్ సమస్యలు,నీటి సమస్యల పనులను చేపట్టాలని గుర్తించారు . ఈ సందర్భంగా 11వ డివిజన్‌లలోని పాలిటెక్నిక్ ఏరియా,ఇప్పలోళ్ళ కాలనీ,గొల్ల బాండ తాండ సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలు,నీటి సరఫరా సమస్యలు ప్రధాన సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని, సంబంధిత అధికారులతో త్వరగా పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇప్పలోళ్ళ కాలనీలో నూతనంగా వేసిన బోరు ని ప్రారంభించి హోటల్ చందు గారి అన్న కూతురు ప్రధనం కార్యక్రమంలో పాల్గొని వధువు ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 29 వార్డ్ కార్పొరేటర్ ఆయిశ సిద్దిఖా ముజీబ్ , 30 వార్డ్ +. లక్ష్మీదేవి గిరి గౌడ్ , AE నుస్రత్ , బుచ్చన్న, శ్రీనివాసులు, జి శ్రీనివాస్ గౌడ్ జగదీష్ యాదవ్ ఎం శ్రీనివాసులు అన్వర్ ఖాన్ మధుసూదన్ రెడ్డి మునీర్, మహేష్ నాయక్ రాజు నాయక్, బాలు నాయక్,వైశ్య నాయక్ రామ్ నాయక్ తిరుపతయ్య గౌడ్ ఇప్పటి రాజు మరియు పాలిటెక్ని ఏరియా పెద్దలు, తాండ పెద్దలు ఇప్పలోళ్ళ కాలనీ వాసులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి..




సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర): రెండు రోజులపాటు జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు శనివారం సూర్యాపేటలో ప్రారంభమైనవి. టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ అమరులకు నివాళి సందేశాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టీయుసీఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రంలోని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తున్నామన్నారు. మూడవ ప్రపంచ దేశాలపై గుత్తాధిపత్యం కోసం అమెరికా చేస్తున్న కుట్రలకు మోడీ సర్కార్ వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, రాజన్న, రామయ్య, హన్మేష్, వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ముత్తెన్న, యాకుబ్ షావలి, ప్రవీణ్ రాష్ట్ర కోశాధికారి కిరణ్,రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, సుధాకర్, రాము, మధుసూదన్, పుల్లన్న, నరసింహ, రామ్ లక్ష్మణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొడ్డలి నర్సన్న, సయ్యద్ హుస్సేన్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ ప్రథమ స్థానం

పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ ప్రథమ స్థానం నిలిచింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూరాష్ట్రంలో ఇంటి పన్నువసూళ్ళలో ఇప్పటి వరకు రెండు పర్యాయాలు ఇంటి పన్నులు పూర్తి చేయడం ఒక చరిత్ర అని అన్నారు. శనివారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను వసూళ్ళలో పూర్తి చేసి, ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చ్ 31పూర్తికాక ముందే ఈ నెల 13న పూర్తి చేసి ఒక చరిత్రను సృష్టించడం గర్వకారణమని అయన అన్నారు. మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో వసూలు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, భాస్కర్ సూపర్ వైజర్లు వికాస్, రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, వాణి, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్, సదానందశీ తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల ఆర్థిక ఇబ్బందులపై చర్య తీసుకోవాలి



చింతకాని మార్చి 14 (విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు దాచుకున్న సొమ్మును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిఆర్ పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారంనాడ నాగులవంచలో జరిగిన పిఆర్ పిఏ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు (పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ, గ్రాట్యువిటీ, కమ్యుటేషన్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన గురవుతున్నారని తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి, పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ మధుసూదన్ రెడ్డి, జి చంద్రశేఖర్, నంజాల పుల్లయ్య, అంబటి శాంతయ్య, డి.శివ నారాయణ రెడ్డి, ఏం. బాబురావు, తాత రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(విజన్ ఆంధ్ర): ఆర్.బి.హెచ్.వి. పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గంవ ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ..

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే..



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 14: శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్,ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు,విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు,ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు,విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, మార్చి 14 (విజన్ ఆంధ్ర): గ్యాస్ సిలిండర్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నకిలీ వాట్సాప్/ఎస్ఎమ్ఎస్ లింకులు, తక్షణ డెలివరీ ఆశ చూపి అడ్వాన్స్ డబ్బులు అడగడం, ఖేజ అప్‌డేట్ పేరుతో OTP అడగడం వంటివి మోసపూరిత చర్యలలో నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలి, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్యాస్ కొరత ఉందని, వెంటనే బుక్ చేసుకోండి" అని వచ్చే సందేశాలు లేదా వాట్సాప్ లింక్‌లను నమ్మవద్దని, ఇవి వ్యక్తిగత వివరాలను, డబ్బును దొంగిలించడానికి పన్నే పన్నాగంగా గ్రహించాలన్నారు. అదేవిదంగా గ్యాస్ సిలిండర్ డెలివరీకి ముందు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ పేమెంట్ చేయమని కోరితే అది మోసమని గ్రహించాలని,OTP/UPI పిన్ షేర్ చేయవద్దని, ఖేజ అప్‌డేట్ లేదా సబ్సిడీ పేరుతో ఎవరైనా ఫోన్ చేసి OTP, బ్యాంక్ వివరాలు, లేదా UPI పిన్ అడిగితే అస్సలు చెప్పకూడదన్నారు. గ్యాస్ సిలిండర్‌ను అధికారిక మొబైల్ యాప్‌లు, ఏజెన్సీ వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ మోసపోతే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని, cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలన్నారు.

## కామారెడ్డి ఔటర్ రింగు రోడ్డు కు 500 కోట్లు మంజూరు చేయాలని మంత్రి నితిన్ గడ్కారిని కలిసిన ఎం ఎల్ ఎ, వెంకట రమణారెడ్డి



కామారెడ్డి బ్యూరో మార్చ్ 14 (విజన్ఆంధ్ర): కామారెడ్డి చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం 500 కోట్లతో, అలాగే సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్) కింద 50 కోట్ల నిధులు కేటాయించాలని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని కలిసి వినతిపత్రం సమర్పించన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు. గతంలో 550 కోట్ల రూపాయల వ్యయంతో 54 కిలోమీటర్ల పొడవు తో కామారెడ్డి చుట్టు ఔటర్ రింగు రోడ్డు విషయమై గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలసి స్థల పరిశీలన వ్యయం ప్రణాళికలు చేయాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని మళ్ళీ గుర్తు చేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారుల పొడిగింపు, అభివృద్ధి గురించి నూతన రహదారుల ఏర్పాటు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్టియర్ ఫండ్ కింద లింగపూర్ నుండి టెక్రియల్ వరకు 50 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి కి విన్నవించినట్టు తెలిపారు. రింగు రోడ్డు పనుల ప్రణాళిక వేగవంతం చేయటానికి అధికారులకు ఆదేశించినట్టు, 50 కోట్ల నిధుల కేటాయించినట్లు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి



కొడిమ్యాల, మార్చి 14:( విజన్ ఆంధ్ర ): మండలంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను జిల్లా విద్యాధికారి సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులతో మాట్లాడి పరీక్ష ఎలా జరిగిందో తెలుసుకున్నారు. భయపడకుండా ఆత్మవిశ్వాసంతో మిగిలిన పరీక్షలను రాయాలని విద్యార్థులకు సూచించారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

### -జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ( విజన్ ఆంధ్ర ) : 2026 మార్చ్ 14 శనివారం నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ శనివారం ఒకరి ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి తదితరులు ఉన్నారు. మాల్ ప్రాక్టీస్ ఒక్కటి కూడా జరగలేదన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిని జి రేణుకా దేవి ఐదు కేంద్రాలు జిల్లా అదన కలెక్టర్ రెండు కేంద్రాలు ఫ్లయింగ్ స్క్వాడ్స్ 23 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## వేసవిలో నిటి ఇబ్బంది లేకుండా చూడాలి

కామారెడ్డి బ్యూరో మార్చ్ 14 (విజన్ఆంధ్ర):కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని ఎం.వి.ఆర్ నర్సరీ , భవాని నగర్ నర్సరీ లను సందర్శించి పెంచబడుతున్న మొక్కలను పరిశీలించారు. గోదావరి జలాల ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా పై ఫిల్టర్ బెడ్ సిబ్బందిని ఫిల్టర్ బెడ్ లో నీటి సరఫరా చేయు మోటార్ పంప్ ఒకటి పనిచేయకపోవడాన్ని పరిశీలించి వెంటనే రిపేరింగ్ చేయించవలసిందిగా , ఈ వేసవిలో నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలను చేపట్టవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు.

## హోటళ్ళు , రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు డొమెస్టిక్ సిలిండర్లు సీజ్

ఖమ్మం మార్చ్ 14 (విజన్ ఆంధ్ర): జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఈరోజు ఖమ్మం టౌన్‌లో హోటళ్ళు మరియు రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు హోటళ్ళు మరియు రెస్టారెంట్లు గృహ అవసరాల కొరకు మాత్రమే ఉపయోగించవలసిన డొమెస్టిక్ గ్యా+ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో మొత్తం 20 డొమెస్టిక్ LPG సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇది చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.తీసుకున్న చర్యలు: అక్రమంగా వాడుతున్న మొత్తం 20 డొమెస్టిక్ LPG సిలిండర్లను సీజ్ చేశారు.సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డొమెస్టిక్ సిలిండర్లు ప్రభుత్వ సబ్సిడీపై సామాన్య గృహస్తుల కోసం మాత్రమే అందించబడతాయని, వాటిని వాణిజ్య అవసరాలకు దుర్వినియోగం చేయడం EC Act 1955, Section 6A కింద శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. హోటళ్ళు, రెస్టారెంట్లు మరియు ఇతర వాణిజ్య సంస్థలు కేవలం కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని, లేనిచో కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టంగా తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని కూడా హెచ్చరించారు.

## అక్రమంగా నిల్వ వుంచిన గ్యాస్ సిలిండర్లు సీజ్

తిరుపతి : తిరుపతి రూరల్ (మం) వేదాంతపురంలో సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. భారత్ గ్యాస్ గోడౌన్లో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసారు. మొత్తం 1056 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన సిలిండర్ల విలువ సుమారు రూ.19.70 లక్షలు . స్వాధీనం చేసుకున్న వాటిలో 312 డొమెస్టిక్, 744 కమర్షియల్ సిలిండర్లు వున్నాయి. అనుమతి లేకుండా ఇతర కంపెనీ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు గుర్తించారు. గోడౌన్ కు సివిల్ సప్లై శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు గోడౌన్ను జిల్లా అధికారి శేషాచల రాజు సీజ్ చేసారు. గోడౌన్ నిర్వాహకుడు గోపీనాథ్ రెడ్డిపై చర్యలకు ఆదేశించారు.

# రాబరీ కేసులో 4 గురు నిందితుల అరెస్ట్..





సూర్యాపేట మార్చి 14 (విజన్ ఆంధ్ర): రాబడి కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం జిల్లా ఎస్పీ నరసింహ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిందితులు కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నస్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్, బాల మైనర్ ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగలించి ఆటోలో ప్రయాణం చేస్తూ ఒంటరిగా ప్రయాణిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వృద్ధ మహిళ ను బెదిరించి ఆభరణాలు దొంగలించి , దొంగలించిన ఆటోలోనే తిరుగుతూ రాత్రివేళ తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం వీరి పద్ధతి అని తెలిపారు.సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి మార్చి 6 ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని కోటి నాయక్ తండ శివారులో ఒక వృద్ధురాలిని ఆటోలో ఎక్కించుకుని కొంత దూరం తీసుకువెళ్లి వృద్ధురాలని చంపుతామని బెదిరించి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న వెండి గొలుసు దొంగలించుకొని వెళ్ళినారని, దీనిపై సంబంధిత వారు 10వ తారీఖున ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా రాబరీ దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా సిసిఎస్ పోలీసులు ఆత్మకూరు పోలీసులు నేరానికి పాల్పడ్డ వారిని టెక్నాలజీ ద్వారా గుర్తించి కదలికలను గమనిస్తూ శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎనుబాముల గ్రామ స్టేజీ వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు అనుమానిత వ్యక్తులు ఒక టీఎస్ 29 టీ 1190 గల ఆటోలో నిమ్మికల్ వైపు వెళుతున్నారు. వీరిని ఆపి తనిఖీ చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, 5 లక్షల విలువైన 1.5 కేజీల వెండి మరియు 4 లక్షల విలువైన 3 ఆటోలు, 50 వేల విలువైన ట్యాబ్, ల్యాప్ టాప్, 1 బైకు, 1 టీవి, 2 సెల్ ఫోన్లు సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కేసు చేదనలో బాగా పనిచేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, టెక్నికల్ టీం అర్ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్ పోలీస్ సిబ్బంది ఆత్మకూరు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## బీసీల ఐక్యంగా ఉండి హక్కులు సాధించాలి

### – మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్




మహబూబ్ నగర్ రూరల్ మార్చి 14 (విజన్ ఆంధ్ర ): బీసీల ఐక్యంగా ఉండి హక్కులు సాధించాలని మహబూబ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం జెజెఆర్ ఫంక్షన్ హాల్ లో దీజూా అధ్వర్యంలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల కు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడారు.నూతనంగా ఎన్నికైన బీసీ సామాజికవర్గలకు చెందిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు మహాత్మా జ్యోతిబా పూలే ఆత్మీయ సమ్మేళన మహోత్సవంను దీజూా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీ సమాజం ఐక్యంగా ఉంటేనే మరింత ముందుకు సాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు , కార్పొరేటర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్ , దీజూా రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు , జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ , బీసీజేఎస్‌సీ నాయకులు బెక్కం జనార్ధన్, జలజ రమేష్, గౌడ్, ఫ్రూచీజు మానేజ్మెంట్ పెద్దలు, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, శేఖర్, అనుపాటి ఆంజనేయులు ఇతర ప్రజా ప్రతినిధులు మరియు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రతిభకు వేదికగా గ్రీన్‌వుడ్‌లో "చిల్డ్రన్స్ విజ్డమ్ ఫేర్"

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ( విజన్ ఆంధ్ర,): హంటర్ రోడ్‌లోని గ్రీన్‌వుడ్ హై స్కూల్లో నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన "చిల్డ్రన్స్ విజ్డమ్ ఫేర్" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్లు జి. భరద్వాజ్ నాయుడు మరియు ధర్మారెడ్డి మార్గదర్శకత్వంలో, అలాగే జి.ఎం. ప్రభు కుమార్ , ప్రిన్సిపాల్ మంజులా దేవి , అకాడెమిక్ డీన్ రవీందర్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మరియు ఏసీఓ రాజేశ్వరి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఫేర్‌ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాన్హవి , ప్రొఫెసర్ వి. రవీందర్ (రిటైర్డ్ ప్రొఫెసర్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగం, కాకతీయ యూనివర్సిటీ) మరియు ప్రొఫెసర్ పి. సంపత్ కుమార్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఐటీ వరంగల్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి చిన్నారుల సృజనాత్మకతను అభినందించారు.



ఈ ఫేర్‌లో విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అనేక వినూత్న ప్రదర్శనలు మరియు వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ముఖ్యంగా డయాలిసిస్ విధానం ఎలా పనిచేస్తుందో చూపించిన వర్కింగ్ మోడల్, ఉగాది పండుగ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ప్రత్యేక సెట్టింగ్, కేరళలోని ప్రసిద్ధ పద్మనాభస్వామి ఆలయం నమూనా, పగలు రాత్రి ఏర్పడే విధానాన్ని వివరించిన వర్కింగ్ మోడల్, అలాగే అడవుల నరికివేత (డిఫారెస్టేషన్) ప్రభావాన్ని చూపించిన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు వివిధ విషయాలకు సంబంధించిన ప్రాజెక్టులు మరియు ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.


## ప్రజలు వైద్య నిపుణుల సేవలను వినియోగించుకోవాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక, 99రోజులు కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్పెషలిస్ట్ వై ద్య శిబిరం ను ఉప్పల్ సర్పంచ్ –రమ నాగరాజు, ఉప సర్పంచ్, సిద్దార్థ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి ప్రారంభించారు. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, స్పెషలిస్ట్ క్యాంప్స్, ప్రభుత్వం నిర్ణయం మేరకు,కలెక్టర్ ఆదేశాల తో జిల్లాలో ఇప్పటి వరకు 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6/3/26నుండి నిర్వహించడం జరిగింది,1597 మందిని ఎంజీఎం హాస్పిటల్ నుండి వచ్చిన 6 గురు స్పెషలిస్ట్ లు పరీక్షించారు ,వీరిలో నుండి ఎంజీఎం , కు, జి ఎం హెచ్ కు 132 మందిని తదుపరి వైద్యం కొరకు పంపడం జరిగింది. కావున ఈ రోజు ఈ ఉప్పల్ జూప్తుషె పరిధిలో గల ప్రజలు వైద్య సేవలను వినియోగించు కోవాలని కోరారు సర్పంచ్, రమ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా మంచిది అని, ప్రజలు ఎవ్వరు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా, ఉండాలని, ఒకవేళ వ్యాధులు ఉన్నట్లు పరీక్షల ద్వారా నిర్ధారణ అయితే ప్రభుత్వంమే వైద్య చేపిస్తుందని తెలిపారు. ఉపసర్పంచ్ సిద్దార్థ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వం నిర్వహించినా ప్రజలు భాగస్వామ్యులై సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంజీఎం హాస్పిటల్ స్పెషలిస్ట్ లు, పి హెచ్ సి వైదులు, డాక్టర్. రేనుక, డాక్టర్. సంయుక్త, డాక్టర్ సర్వేశం, హెల్త్ సూపర్వైజర్ కనకలక్ష్మి,ప్రభాకర్, ఫార్మసిస్ట్ సుచరిత, స్టాఫ్ నర్స్ సరిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ , ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు, ఆశలు, పాల్గొన్నారు.

## హనుమకొండలో పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 14 ( విజన్ ఆంధ్ర ): పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా



కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సర్వోత్తమ్ రెడ్డి..



సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర): ఇటీవల రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని శనివారం హైదరాబాదులో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, టిపిసిసి కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్‌లు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు. అవసరమైన మేర సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగిందని, జిల్లా మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని కలెక్టర్ హెచ్చరించారు.

## దివ్యాంగులకు 4 వీల్ చైర్స్




సత్తుపల్లి మార్చి 14 ( విజన్ ఆంధ్ర): స్థానిక సత్తుపల్లి పరిధిలో గల ఆశ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ నందు స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల ద్వారా దివ్యాంగులకు 4 వీల్ చైర్లు ను ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు సత్తుపల్లి ఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో దివ్యాంగులు మాట్లాడుతూ సమాజంలో మేము పడే ఇబ్బందిని బాధలను పెద్దగా ఎవరు పట్టించుకోరు, ఒకోసారి మా వైకల్యం మీద మాకే బాధ వేస్తుంది, కనీస అవసరాలకు మేము వెళ్లాలన్న, మమ్మల్ని ఎవరైనా తీసుకెళ్లాలన్నా ఎంతో ఇబ్బందిని ఎదుర్కొంటున్నాము ఇలాంటి దయానియా పరిస్థితిని గుర్తించి ఆ దేవుడు మీ రూపంలో మా వైకల్యం మర్చిపోయే విధంగా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా మాకు అవసరమైన వీల్ చైర్లు అందించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి మరియు ధాతలకు మేము ఎంతో ఋణపడి ఉంటామని, మీ సహాయనికి ఆశ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పిల్లి మల్లికార్జున్, బల్లెం చిరంజీవి, వేమురమేష్ , బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(విజన్ ఆంధ్ర): రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని, నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ ఘనంగా ప్రారంభం

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 14.( విజన్ ఆంధ్ర ): ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహిస్తున్న "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఇనాగురల్ సెషన్కు ముఖ్య అతిథిగా టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి టెట్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య గారు ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశం ఇచ్చారు. సాంకేతిక విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ కాలంలో విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్.వి.ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డా. ఎర్రబెల్లి తిరుమలరావు అధ్యక్షత –వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టెక్నికల్ ఫెస్టివల్స్ ఎంతో ఉప



యోగపడతాయని తెలిపారు. వైస్ చైర్పర్సన్ డా. ఎర్రబెల్లి సువర్ణ మాట్లాడుతూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.సంస్థ కార్యదర్శి అనూప్ కార్యక్రమ నిర్వహణపై వివరాలు తెలియజేసి, విద్యార్థులు వివిధ టెక్నికల్ మరియు నాన్–టెక్నికల్ ఈవెంట్స్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ప్ర డా. హర్షిణి గారు మాట్లాడుతూ టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ ద్వారా విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదిక లభిస్తుందని తెలిపారు. ఇనాగురల్ సెషన్లో ముఖ్య అతిథులు సంస్థలో ప్లేస్ అయిన విద్యార్థులకు ఆఫర్ లెటర్లు అందజేసి.అలాగే అకడమిక్ ప్రతిభ కనబర్చిన టాపర్ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఈ సంవత్సరం 100% ప్లేస్మెంట్స్ సాధించడం విశేషమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. టెక్ స్ప్రింగ్ ఫెస్ట్లో దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫెస్ట్లో పలు టెక్నికల్ పోటీలు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు డా. ఈ.వి. రావు , వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

నారాయణపేట ప్రతినిధి మార్చ్ 14( విజన్ ఆంధ్ర) :జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హై స్కూల్ లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## బిసి ప్రజా ప్రతినిధులను సన్మానించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 14 (విజన్ ఆంధ్ర ): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్స్ లో మహబూబ్ నగర్ జిల్లా – బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బీసీ స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్లకు మహాత్మ జ్యోతిబాపూలే ఆత్మీయ సన్మాన మహోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, బీజేపీ నాయకులు శాంతి కుమార్, బిఆర్ఎస్ నాయకులు కెఎస్ రవి కుమార్, కోరమోని వెంకటయ్య, గంజి వెంకన్న, శివరాజ్, మున్నూరు రాజు, బిసి నాయకులు కే కృష్ణుడు, లక్ష్మణ్ గౌడ్, రాఘవేందర్, ధనుంజయ, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు 10వ తెలుగు పరీక్షా ప్రశాంతం

### మన్ననూర్ లో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 14: పదో తరగతి పరీక్షల 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10651 మంది విద్యార్థులకుగాను 10630 మంది పరీక్షలు రాశారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, తొలిరోజు తెలుగు పరీక్షకు 98.80% హాజరుశాతంనమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.అదేవిధంగా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యార్థులు 5 మందికి గాను, నలుగురు విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. తొలిరోజు పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు పై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజరయ్యారని ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని సి ఎస్, కలెక్టర్కు తెలిపారు. విద్యార్థి నేటి తొలి పరీక్షకు గైర్హాజర్ గల కారణాలను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షలకు గైర్హాజర్ కాకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు.డీఈవో రమేష్ కుమార్ పాలెం, నాగర్ కర్నూల్ లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష ప్రక్రియను పరిశీలించారు.జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. తొలి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

## 110 మంది జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం
### – ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 14 (విజన్ ఆంధ్ర ): దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు భీమా సౌకర్యం కలిపించి అండగా నిలుస్తానని దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని సుమారు 110 మంది జర్నలిస్టుల కుటుంబాలకు 'ఆరోగ్య భరోసా' (హెల్త్ కార్డులు) కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కాటం నాగరాజు గౌడ్ నేతృత్వంలో సోమవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు మరియు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల దయనీయ స్థితిని కాటం నాగరాజు గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. నూతన అక్రిడిటేషన్లు రాగానే అందరి జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో ప్రమాద బీమాతో పాటు, వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు తన సొంత నిధుల నుండి సహకరిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల వినతికి తక్షణమే స్పందించి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రతినిధులు మరియు నియోజకవర్గ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిలిండర్ల కొరత లేదు
### ఒకరిపై ఉన్న సిలిండర్ మరొకరు వాడితే చర్యలు తప్పవు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు మార్చి 14;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకరి పేరు మీద దిగుమతి అయిన సిలిండర్ ను ఇతరులు వాడకం చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇండ్లలో వాడకం చేసుకునే సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని కేవలం ఇండస్ట్రియల్, హోటల్లో వాడుకునే కమర్షియల్ సిలిండర్ల కు కొంత కొరత ఉందని తెలిపారు. వినియోగదారులు గతంలో 15 రోజులకోసారి గ్యాస్ బుక్ చేసుకునేవారని, ప్రస్తుత పరిస్థితిలో 45 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు

- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు
/సంక్షేమ హాస్టళ్లు, హాస్పిటల్స్,విద్యా సంస్థలు, అంగన్వాడి సెంటర్ లు, గ్యాస్ సరఫరాకు చర్యలు
- సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు
- పోలీస్,పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో టీంల తనిఖీలు
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 14 (విజన్ ఆంధ్ర ): జిల్లా లో గృహ అవసరాలకు ఎల్.పి.జి.గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెబెక్స్ సమావేశం ద్వారా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు లిడిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటులి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా,జిల్లా ఎస్.పి., రెవెన్యూ అదనపు కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి,ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., సంక్షేమ శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ఆర్.ఎం.లు,గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి సభ్యులు గా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేలా డిస్ట్రిబ్యూటర్ లు సరఫరా చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు,ఆసుపత్రులు, అంగన్వాడి లు,పాఠశాలలు, గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది తో సమావేశం నిర్వహించి సమీక్షించాలని,గ్యాస్ అవసరం ననుసరించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పోలీస్,పౌర సరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టీమ్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ విక్రయించకుండా,గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ లను కమర్షియల్ గా వినియోగించకుండా తనిఖీ లు చేపట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా తనిఖీ లు చేపట్టి 28 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా నోడల్ అధికారి సూర్య కిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.జిల్లాలో శనివారం మహబూబ్ నగర్ పట్టణం,జడ్చర్ల, దేవర కద్ర పట్టణాల్లో పౌర సరఫరాల డి టి.లు,అధికారులు,పోలీస్ శాఖ అధికారుల తో ఏర్పాటు చేసిన 4 టీమ్ లు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో వాణిజ్య పరంగా వినియోగిస్తున్న 41 డొమెస్టిక్ సిలిండర్ లను స్వాధీనం చేసుకుని 32 కేసులు నమోదు చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన ఏటూరు నాగారం సర్పంచ్



ములుగు మార్చి 14;విజన్ ఆంధ్ర ప్రతినిధిఏటూరు నాగారం:గత సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ బాధ్యతను కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు భుజాన వేసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆలయ నిర్మాణంలో ప్రధాన ఘట్టమైన స్లాబ్ పనులను ప్రారంభించగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పుట్ట రూపంలో వెలిసిన అమ్మవారి మహిమ చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఎంతో ప్రసిద్ధి అటువంటి పవిత్ర పుట్టకు రక్షణగా, భక్తులు సౌకర్యవంతంగా మొక్కులు చెల్లించుకునేలా ఆలయాన్ని నిర్మిస్తున్నారు.

## కల్లుగీత కార్మికులు 17న చలో ఇందిరా పార్క్




ములుగు మార్చి 14;విజన్ ఆంధ్ర ప్రతినిధి): కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించి ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జిల్లాలోని కల్లు గీత కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కల్లు గీత కార్మికుల కు విజ్ఞప్తి చేశారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లు గీత సొసైటీ లను పునరుద్ధరణ చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ పెన్షన్ చెల్లించి పెండింగ్ లో ఉన్న 11 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నారాయణపేట జిల్లాలో సిలిండర్లకు కొరత లేదు

- గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో లోటు రానివ్వం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి.

నారాయణపేట ప్రతినిధి మార్చ్ 14 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిలిండర్లకు కొరత లేదని స్థనిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్ లు,గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్,సరఫరా పై ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని ఈ సందర్భంగా సమావేశంలో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు




వివరించారు. అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా.. స్టాక్ నిల్వ చేసినా ..చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్. ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు , ఆ బృందం హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీలు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని తేల్చి చెప్పారు. పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసిన సమయంలో గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 31 6 ఏ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని,డెలివరీ బాయ్ లు సిలిండర్లను డైవర్ట్ చేయకుండా డీలర్ లు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని,తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, డీలర్లు భీమయ్యగౌడ్, శాంత్ కుమార్, అశోక్, ఉదయ్, దత్తాత్రేయ, భాస్కర్, శ్రీనివాస్, శాంతయ్య ,ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

## షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్

దుబయ్,మార్చి14 :దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెడ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి. వీధుల్లో జనసంచారం కనిపించడం లేదు.

# ఎల్పిజి గ్యాస్ ను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 14 : ఎల్పిజి సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తాం, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం జిల్లాలో గృహ అవసరాలకు ఎలాంటి కొరత లేదు. విపత్కర పరిస్థితుల్లో సేవా భావంతో పనిచేయండి. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. కలెక్టరేట్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనే సేవా భావంతో పని చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలోని 17 గ్యాస్ ఏజెన్సీల ద్వారా రోజువారి పంపిణీ ప్రక్రియ,నిలువలు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎల్పిజీ డీలర్ల దగ్గర బుకింగ్ స్టాక్, సరఫరాపై సమావేశంలో సమీక్షించి ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, ఎల్పిజీ గ్యాస్కు ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు



వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా, స్టాక్ నిల్వ చేసినా చర్యలు తప్పవని, పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలు, ఎస్ఐలతో కూడిన ఐదు బృందాలను ఏర్పాటు చేశామని, హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎల్.పీ.జీ సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే, నిత్యావసర సరకుల చట్టం, 1955 ప్రకారం.. కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య దుకాణాల నుండి స్వాధీనం చేసుకుని వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలకు, ఆసుపత్రులకు, అంగన్వాడీ కేంద్రాలకు, అనాధశ్రమాలకు ఇండెంట్ లు అందిన వెంటనే జాప్యానికి తావు లేకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని ఏజెన్సీల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు, రోగులు, వారి అటెండెంట్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని అన్నారు. ఆసుపత్రులలో ఇన్ పేషంట్ల సంఖ్యకు అనుగుణంగానే సిలిండర్లు ఇండెంట్ పెట్టేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని డీ.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత ఎంతమాత్రం లేదని అన్నారు.

ఆన్లైన్లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలన్నారు. సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని, అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాన్ని జిల్లాలోని పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థల అధికారులు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రక్షణకై ఉద్యమిద్దాం - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 14 (విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకు ఉద్యమించాలని జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ఉపాధి హామీ పథకం పై బిజెపి పార్టీ చేస్తున్న కుతంత్రాలను గ్రామాల్లో ఉన్న ప్రజలకు వివరించి, బిజెపి పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ నుంచి జూలై వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను కలుపుకుని గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులపై ఆర్థిక భారం వేస్తూ, పూర్తిగా పథకాన్ని నిర్మూలించే విధంగా ముందుకెళ్తున్న కేంద్ర ప్రభుత్వం దీఫూ మొండి వైఖరిని నిరసిస్తూ, ఆ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించేలా ఉద్యమించాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ జిల్లా ణజజ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జూవీ రాష్ట్ర కార్యదర్శి జన్వీ , జూవీ సభ అధ్యక్షులు ఈ. రాములు, జ×ుఖ నాయకులు కిల్లా గోపాల్ , KVPS నాయకులు ఎం. కుర్మయ్య , మాణిక్యం రాజు , ఆహ్వాన కమిటీ చైర్మన్ డా. మధుసూదన్, 57వ డివిజన్ కార్పొరేటర్ ఎం.పి. ప్రవీణ్ కుమార్ , 60వ డివిజన్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :గృహుకారికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం) ప్రత్య కచట్టం తీసుక రావాలి అని గృహకార్మికుల యూనియన్ తెలంగాణ వనపర్తి జిల్లా కేతింటేటర్ జయభారతి. ప్రభుత్వానికి డిముండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లాలో కమలనగర్ కమ్యూనిటి భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిన్నమ్మ తామస్, రెండో వార్డ్ కౌన్సిలర్ రమాదేవి హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విలేఖరుల సమువేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో 11 లక్షలనుండి గృహ కార్మికులు రజకులు ఉంటారని వనపర్తిలో 2000 పైగా గృహ కార్మికులు ఉన్నారని వారన్నారు. వారికి సరైన చీతంతాక ఈత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని అన్నాడు . గృహా కార్మికుల మహిళలకు సామాజిక భద్రత కూడా లేదని . గృహ కార్మికులకు సరైన గుర్తింపు గౌరవం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గృహకార్మికులు అందరు కలిసి ర్యాలీగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డును పంపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు యాదమ్మ ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, ముబీన్, సత్యమ్మ, లక్ష్మి, సరోజు: మొత్తం100 మం పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ నిల్వలపై చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి**

**సీఎంర్ పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష**




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏ విధమైన అక్రమాలు, నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి జిల్లా పరిధిలోని సీఎంర్ పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న సీఎంర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



నిర్మల్ జిల్లా, మార్చి 14,(విజన్ ఆంధ్రా);పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారుశనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున, పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు పరీక్షా గదులను తిరుగుతూ, పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని చూశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, లైటింగ్, త్రాగునీరు, తదితర మౌళిక సౌకర్యాలు కల్పించారో లేదో పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష కేంద్రంలో కేటాయించిన విద్యార్థుల సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాసేలా పటిష్ట ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా పరీక్షల ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని, అన్ని పరీక్షలను పకడ్బందీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రం తనిఖీలో డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో జాప్యం వద్దు.. నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలి!

**ప్యాకేజీ-16 కాలువ పనుల్లో జాప్యంపై మంత్రి ఆగ్రహం**

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: మంత్రి జూపల్లి కృష్ణారావు**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకత పాటించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వనపర్తి ఐడీఓసీ (×ణూజ) కార్యాలయంలో ఏదుల, పాన్ గల్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీఓలు, డీపీఓ, డీఎల్పీఓలతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ పీడీ, ఏఈలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిధులను ఏ ఏ పనులకు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలో వివరిస్తూనే, గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు.అనంతరం నీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి జూపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువ లైనింగ్, డిస్ట్రిబ్యూషన్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన.. ప్యాకేజీ-16 కాలువ పనుల్లో జరిగిన అవకతవకలపై సీఈ, ఎస్ఈ స్థాయి అధికారులను నిలదీశారు. పనుల్లో నాణ్యత లోపించడం, నిధుల దుర్వినియోగంపై అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే ఈ అంశాన్ని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్యాకేజీ-16కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వెంటనే అందజేయాలని ఆదేశించిన మంత్రి, త్వరలోనే తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ మాసం ను పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి, పలువురికి రంజాన్ తోఫా అందజేశారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సానుభూతి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారంతో సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజహిద్, ముస్లిం మత పెద్దలు అఫ్జాలుద్దీన్, రహీం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం డ్రైనేజీపనులతో చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్

**కమిషన్ కక్కుర్తి... పర్యవేక్షణ నిల్ అధికారుల... అలసత్వంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం**



మల్కాజిగిరి, మార్చి 14, (విజన్ ఆంధ్ర): రాజుల సొమ్ము రాళ్ల పాలు అన్న చందంగా తయారైంది మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సీతారాం నగర్, దేవినగర్ లో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ అభివృద్ధి పనుల తీరు. లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న ఈ అభివృద్ధిపనులు కొద్ది రోజుల్లోనే మళ్లీ మొదటికి వస్తుండడం సంబంధిత కాంట్రాక్టర్ల పనితీరు, అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. అధిక శాతం కమిషన్ కోసం ఈ పనులు నాణ్యత లేకుండా, కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం చేపడుతు న్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. డస్ట్ వర్క్ జరిగేట ప్పుడు ఇక్కడ ఎవరు ఉండరు. లేబర్ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారు. తూతూ మంత్రంగా సిమెంటు కలిపి డ్రైనేజీ పనులు కొనసాగిస్తున్నారు. కాలనీ వాసులు ఇదేమిటని అడగగా మాకు తెలువది మా కాంట్రాక్టర్ ఎలా చేయమంటే అలా చేస్తాం అని సమాధానమిస్తున్నారని స్థానికులు తెలిపారు.ఈ డ్రైనేజీ నిర్మాణ ప్రక్రియనాణ్యత లోపంపై సంబంధించిన అధికారులు చూసి చూడనట్లువ్యవహరిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, పనులు పర్యవేక్షణ చేసి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



రేగొండ మార్చి14 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లును అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజేందర్, పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం కదిలిన కాషాయ దండు

- కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమైన అంజన్న ఆశీర్వాద యాత్ర
- బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేసిన బీజేపీ నుండి ఎన్నికైన కౌన్సిలర్స్ ,
- ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు






కరీంనగర్,(విజన్ ఆంధ్ర), మార్చి 14: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం భారీ ఎత్తున కాషాయ సైనికులు తరలివచ్చారు.కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమైన "అంజన్న ఆశీర్వాద యాత్ర" లోబండి సంజయ్ తో కలిసి బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి పాటలతో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అంజన్న ఆశీర్వాద యాత్ర మార్మోగింది. కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి పాదయాత్రతో వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు.ఈ మేరకు శనివారం రోజున అంజన్న ఆశీర్వాద యాత్రను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టి, మొక్కులు చెల్లించుకున్నారు.కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూటెన్త్ విద్యార్థులారా కష్టపడి చదివారు ఇష్టపడి రాయండి, టెన్షన్ కు గురికావొద్దు మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనే వారంతా క్రమశిక్షణ పాటించాలని టెన్త్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నడుద్దామన్నారు. టెన్త్ పరీక్ష పూర్తయ్యేవరకు సెల్ఫీల కోసం ప్రయత్నించకండని సూచించారు.పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు వస్తానని గతంలోనే మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు మొదలు కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ లతో కలిసి "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను ప్రారంభిస్తున్ననని అన్నారు. నేను నిత్యం కొలిచే మహాశక్తి అమ్మవారి ఆలయం నుండే ఈ ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించడం సంతోషంగా ఉందని, సమాజానికి మంచి చేయాలని, మమ్ముల్ని గెలిపించిన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలని కోరుతూ అంజన్న ఆలయం వద్దకు పాదయాత్రగా వెళుతున్నమన్నారు. మోదీ స్ఫూర్తి నితిన్ నబిన్ ఆశీర్వాదం రామచంద్రరావు నాయకత్వంలో మేమంతా పాదయాత్రగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారుకొండగట్టు అభివృద్ధికి నిధులిచ్చింది ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వమేనని, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటంవల్లే నిధులు తెచ్చుకోగలిగమన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే టీటీడీ తరహాలో కొండగట్టును అద్భుతంగా అభివృద్ధి చేస్తామని అన్నారుభక్తుల కోసం భారీ అన్నదాన భవనం నిర్మించి వేలాది మంది భక్తులకు సరిపడే కాటేజీలు, గెస్ట్ హౌస్‌లు నిర్మిస్తామని హనుమాన్ దీక్ష, విరమణ సమయంలో వేలాది మంది భక్తులకు సరిపడా అతిపెద్ద దీక్షా విరమణ మండపం నిర్మిస్తామన్నారు.కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను టెంపుల్ కారిడార్ గా చేసేందుకు ప్రయత్నించానని, ప్రతిపాదనలు పంపాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వేడుకున్నా కనీసం ప్రతిపాదనలు పంపలేదని, ప్రతిపాదనలు పంపి ఉంటే ప్రసాదం స్కీం కింద పెద్ద ఎత్తున నిధులు తెచ్చేవాడినని అన్నారు.ఇప్పుడు ఆ స్కీం గడువు ముగిసిపోయిందని అయినా ప్రతిపాదనలు పంపలేదన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ హిందువులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు దారుణం అన్నారు.ముస్లిం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల బాటలోనే వాళ్లు నడుస్తున్నారన్నారు.రెడ్డి, రావు ఎవరైనా సరే మా కాళ్ల కింద పడి ఉండాల్సిందేనని ఒవైసీ కించపర్చినా పట్టించుకోరని,15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతానని మాట్లాడినా నోరు మెదపని మూర్ఖులు కాంగ్రెస్ వాళ్లని, గాంధీభవన్ వేదికగా బ్రాహ్మణోత్తములు ఆశీర్వచనం ఇస్తే... మందుల సామేల్ పచ్చి బూతులు మాట్లాడితే కాంగ్రెస్ నేతలు చప్పట్లు కొట్టడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను హిందూ సమాజమంతా గుర్తించాలని,దేవాలయాలను కూలుస్తున్నా, హిందూ సమాజాన్ని బూతులు తిడుతున్నా ఇంకెన్నాళ్లు సహిద్దామన్నారు.అసలు మందుల సామేల్ ఎస్సీనా? క్రిస్టియనా? సమాధానం చెప్పాలన్నారు.నిజమైన క్రిస్టియన్ కూడా పరులను దూషించదని,నీకు జన్మనిచ్చిన దేవుడిని మోసం చేసి ఇంకో మతంలోకి పోయిన ద్రోహి మందుల సామేల్ అని అన్నారు.మందుల సామేల్ కు శిక్ష తప్పదని,ఆయనపై క్రిమినల్ కేసు పెట్టాలన్నారు.ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయడంతోపాటు మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా చర్యలు తీసుకోని,కాంగ్రెస్ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నన్నారు.మందుల సామేల్ మళ్లీ తుంగతుర్తిలో ఎట్లా గెలుస్తాడో చూద్దామన్నారు. హిందువులను కించపర్చిన బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు జీహెచ్ఎంసీలో ఎట్లా బుద్ధి చెప్పామో తెలుసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ కూడా రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారుకరీంనగర్ నుండి రేకుర్తి మీదుగా కొత్తపల్లి, గంగాధర కుబండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర చేరుకోగా దారి పొడవునా పూల మాలలు, మంగళహారతులు, వీర తిలకంతో బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు మహిళలు, కాషాయ సైన్యం.దారి పొడవునా ఇరువైపులా బండి సంజయ్ కు స్వాగతం పలుకుతూ వేలాదిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎండను లెక్క చేయకుండా బండి సంజయ్ తో కలిసి కాషాయ సైన్యం అడుగులు వేసింది.పాదయాత్రలో స్వచ్ఛంద సంస్థలు, బీజేపీ శ్రేణులుఅడుగడుగునా మంచినీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు. భక్తి పారవశ్యంతో జై హనుమాన్...జై శ్రీరాం అంటూ ముందుకు సాగారు.ఆద్యంతం ఆధ్యాత్మిక యాత్రను తలపిస్తూ కాషాయ జెండాలతో అంజన్న ఆశీర్వాద యాత్ర రెపరెపలాడాయి.రామడుగు మండలంలో జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో అడుగుల వేగాన్ని బండి సంజయ్ తగ్గించారు.రామడుగు మండలం కోన్ రావుపేట సమీపంలో పెద్ద ఎత్తున నడుస్తున్న కార్యకర్తల జోష్ ద్రుశ్యాలను చిత్రీకరించేందుకు డ్రోన్ ను కార్యకర్తలుఎగరవేయగాఅక్కడే చెట్టుపైనున్న తేనెతుట్టెను తాకిన డ్రోన్ తాకగానేతేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం ఏర్పడింది.కొందరు కార్యకర్తలపై తేనెటీగల దాడి చేయడం తో మంత్రి బండి సంజయ్అప్రమత్తమయ్యారు.గాయపడ్డ కార్యకర్తలకు డాక్టర్ల చికిత్సఅందించారు.కొద్ది దూరం వెళ్లి చెట్టు కింద బండి సంజయ్ సేదదీరగా మంత్రికి వైద్యులు రొటీన్ చెకప్ చేశారు.కొద్ది నిమిషాల అనంతరం మళ్లీ పాదయాత్ర ప్రారంభించి గంగాధర మండల కేంద్రానికి చేరుకోన్నారు.అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి పాదయాత్ర ను చేపట్టారు. సాయంత్రం 6.30 గంటల వరకు కొండగట్టుకు చేరుకోవాలనే దీక్షతో మండటెండలోనే పాదయాత్ర కొనసాగించారు.అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో ఎక్కడా ట్రాఫిక్ కు ఇబ్బందుల్లేకుండా పోలీసులకు సహకరించాలని మంత్రి బండి సంజయ్ కోరారు. ఎక్కడైనా ట్రాఫిక్ జాం అయితే విశాలమైన స్థలంలో పాదయాత్రను కాసేపు నిలిపి ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని పోలీసులను బండి సంజయ్ కోరారు.

# టోలీచౌక్ ప్రాంతంలో అగ్నిప్రమాదం

## ట్రాన్స్‌ఫార్మర్ షాటసర్క్యూట్‌తో మంటలు సకాలంలో స్పందించడంతో తప్పిన ముప్పు

హైదరాబాద్,మార్చి14 : టోలిచౌకి కుతుబ్‌షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో శనివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికులను ఒక్కసారిగా భయాందోళనకు గురిచేసింది. రంజాన్ మాసంలో మసీదులో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న వారు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. అయితే మసీదు కమిటీ, స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దాదాపు 2000 మంది ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడం వల్ల కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నగరంలోని టోలిచౌకి ప్రాంతం ఎప్పుడూ జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం. ముఖ్యంగా రంజాన్ మాసంలో ఈ ప్రాంతంలోని మసీదులు భక్తులతో కిక్కిరిసిపోతాయి. అలాంటి సమయంలోనే కుతుబ్ షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ పక్కన ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మొదట చిన్నగా ప్రారంభమైన ఈ మంటలు కాసేపట్లోనే భారీగా ఎగిసిపడుతూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. అగ్ని ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మసీదు కమిటీ సభ్యులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. ముందుగా మహిళలు, చిన్నారులను సురక్షితంగా బయటకు పంపించారు. అక్కడ ఎలాంటి తొక్కిసలాటకు గురికాకుండా చర్యలు తీసుకున్నారు. మసీదు కమిటీ సభ్యులు, స్థానిక యువకులు కలిసి ప్రార్థనలు చేస్తున్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించారు. ఈ చర్యల వల్ల ఎలాంటి గాయాలు లేదా ప్రాణనష్టం జరగకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్నిప్రమాదం సబ్‌స్టేషన్ సమీపంలో జరగడంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. ఎలాంటి పెద్ద ప్రమాదం జరగకుండా ఉండేందుకు వెంటనే ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ చర్యల వల్ల మంటలు మరింత విస్తరించే ప్రమాదం తగ్గింది. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ÷ర్ సిబ్బంది అత్యంత వేగంగా స్పందించి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. భారీగా ఎగిసిపడిన మంటలను పూర్తిగా నియంత్రణలోకి తీసుకువచ్చారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ అధికారులు కలిసి పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ అగ్నిప్రమాదానికి గల అమసలు కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. సబ్‌స్టేషన్ సమీపంలో విద్యుత్ సంబంధిత సమస్య లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది.

# మరింత దిగజారిన బంగారం ధరలు



న్యూఢిల్లీ,మార్చి14 :అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుం డడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివా రం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1, 59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

### పెళ్లికి నిరాకరించిన యువతికి ఎయిడ్స్ ఇంజెక్షన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగి అరెస్ట్ చేసిన పోలీసులు

మేడ్చల్ మల్కాజ్‌గిరి,మార్చి14 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ప్రాంతంలో సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. తనను పెళ్లి చేసుకోవడం లేదనే కోపంతో ఓ యువకుడు, యువతికి ప్రాణాంతకమైన ఎయిడ్స్ సోకిన రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించాడు. సినిమా తరహాలో జరిగిన ఈ పైశాచిక ఘటన ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మనోహర్, బాధితురాలిని కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. మనోహర్‌కు ఎయిడ్స్ పాజిటివ్ ఉందని తెలియడంతో ఆ యువతి అతడితో పెళ్లికి నిరాకరించింది.

# శ్రీ రామ రక్ష.. సర్వ జగద్రక్ష

- రామనామంతో మారుమొగిన సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం!
- శోభయమానంగా రాజాగోపుర శిఖర ప్రతిష్ట!
- పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ సమక్షంలో మహా కుంభాభిషేకం





శేరిలింగంపల్లి మార్చి 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో బ్రహ్మశ్రీ శ్రీ కన్నేపల్లి శివరామ చంద్రమూర్తి గురువు స్వయం పర్యవేక్షణలో వేదవిధులైన బ్రాహ్మణోత్తములచే.. అత్యంత వైభవంగా జరిగిన రాజాగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ,కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వారి సతీమణి శ్యామల దేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మశ్రీ శ్రీ కన్నేపల్లి శివరామ చంద్రమూర్తి గురువు స్వయం పర్యవేక్షణలో వేదవిధులైన బ్రాహ్మణోత్తములచే.. అత్యంత వైభవంగా జరిగిన రాజాగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగినది అని వేదపండితుల వేదఘోషల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయిందని అన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో శ్రీరాముని ఆశీస్సులు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికాలో వీసా మోసాలు

## 11మంది భారతీయుల అరెస్ట్ నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు




వాషింగ్టన్, మార్చి14 :అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు.

# గ్రామీణ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్, మార్చి : 14 ( తెలంగాణ వాణి ప్రతినిధి ):మారుమూల గ్రామాల నుంచి వెలువడుతున్న సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి వాటిని పారిశ్రామిక స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవే షన్ పంచాయత్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 40 మందికి పైగా యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు, పర్యావరణహిత ఇంధన వనరులు, ఆరోగ్య రంగానికి సంబంధించిన వినూత్న నమూనాలు కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కేవలం మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్న ప్రతిభను వెలికితీయడం అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలను వెలికితీసి వాటిని వ్యాపార మార్గాలుగా మలచడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణుల బృందం ఆవిష్కర్తలతో ప్రత్యక్షంగా చర్చించి వారి ఆలోచనలను మరింత మెరుగుపరుచుకునే విధంగా మార్గనిర్దేశం చేసింది. ఐడియా వ్యాలిడేషన్, ప్రోటోటైపింగ్, గో-టు-మార్కెట్ స్ట్రాటజీ, నిధుల సమీకరణ, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆవిష్కర్తలకు అవగాహనకల్పించారు.





# ప్రకృతి కోసం పోరాడే 'కాట్టాన్'..




తమిళ నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటిస్తున్న తాజా సర్వైవల్ థ్రిల్లర్ 'కాట్టాన్'. ప్రముఖ ఓటీటీ వేదిక జియోహాట్‌స్టార్‌లో మార్చి 27న నేరుగా రాబోతున్న ఈ చిత్రం నుంచి చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. దట్టమైన అటవీ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో విజయ్ సేతుపతి ఒక పవర్‌ఫుల్ అటవీ నివాసిగా, రగ్గడ్ లుక్‌లో కనిపిస్తూ తన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేశారు. ప్రకృతిని కాపాడుకోవడానికి, అడవిపై ఆధారపడి జీవించే మనుషుల హక్కుల కోసం ఒక వ్యక్తి చేసే పోరాటమే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం అని తెలుస్తుంది. ట్రైలర్‌లో చూపించిన అద్భుతమైన విజువల్స్, అడవిలోని లోతైన ప్రాంతాల చిత్రీకరణ సినిమాటోగ్రఫీ స్థాయిని తెలియజేస్తుండగా, గ్రిప్పింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదనపు ఆకర్షణగా నిలిచింది. మణికందన్ ఈ సినిమాకు కథను అందించడంతో పాటు బీ. అజిత్ కుమార్ అనే దర్శకుడితో కలిసి సంయుక్తంగా దర్శకత్వం వహించాడు. తమిళంతో పాటు, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలుస్తుంది.

# అల్లు సినిమాస్ స్పెషలేంటంటే...




హైదరాబాద్, మార్చి 14,: భాగ్య నగరం లో సినిమా ప్రేమికులు ఎక్కువ. ఫలానా థియేటర్‌లో మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఉంటుందంటే... ఎంత దూరమైనా ట్రావెల్ చేస్తారు. ఫర్ ఎగ్జాంపుల్... ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లోని పీసీఎక్స్ (లార్జ్) స్క్రీన్‌లో సినిమా చూడటం కొందరికి ఓ అలవాటు!టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్ ఉన్న మన సినిమాలను, హాలీవుడ్ మూవీస్‌ను మంచి వ్యూయింగ్ ఎక్స్‌పీరియన్స్ కోసం పీసీఎక్స్ (లార్జ్) స్క్రీన్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో చూసే ప్రేక్షకులు కొందరు అయితే... వీకెండ్ ఫ్యామిలీతో కలిసి సినిమా చూడాలని ప్లాన్ చేసుకునే వాళ్ళు ఇంకొందరు. ఆ సినీ ప్రేమికుల కోసం హైదరాబాద్ సిటీలో మరొక స్క్రీన్ వచ్చింది. 'అల్లు సినిమాస్'లోని డాల్బీ సినిమా స్క్రీన్. దాని స్పెషాలిటీ ఏమిటి? అందులో సినిమా ఎందుకు చూడాలి? అంటే... ఇప్పటి వరకు హైదరాబాద్ సిటీలోని పలు థియేటర్లలో మీరు త్రీడీ సినిమా చూసి ఉండొచ్చు. అయితే... ఒక్కసారి 'అల్లు సినిమాస్'లోని స్క్రీన్ 1 (డాల్బీ సినిమా)లో త్రీడీ ఫిల్మ్ చూడండి. 'ది బెస్ట్ సినిమాటిక్' ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని చెప్పడంలో అసలు సందేహం అవసరం లేదు. టాలీవుడ్ జర్నలిస్టులను అల్లు సినిమాస్ (థియేటర్ విజిట్)కు తీసుకు వెళ్ళారు. సీతా రాములుగా సాయి పల్లవి, రణబీర్ కపూర్... రావణుడిగా యశ్ నటిస్తున్న 'రామాయణ' గ్లింప్స్ ప్రదర్శించారు. త్రీడీ వ్యూయింగ్ ఎక్స్‌పీరియన్స్ సూపర్బ్ అని చెప్పాలి.'అల్లు సినిమాస్'లోని 'డాల్బీ సినిమా' స్క్రీన్‌లో మెయిన్ ఎట్రాక్షన్ ఉ స్పెషాలిటీ... సౌండ్ క్వాలిటీ. థియేటర్ టోటల్ సీటింగ్ కెపాసిటీ 634. ఇందులో టోటల్ 78 స్పీకర్స్, 165 సౌండ్ ఔట్ లెట్స్ ఉన్నాయి. ప్రస్తుతానికి (మార్చి 12, 2026)కు ఇండియాలోని అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్ ఇదే. హైదరాబాద్ సిటీలో మొట్టమొదటి స్క్రీన్ కూడా! ఇది ఫ్లాగ్ షిప్ డాల్బీ సినిమా ఆడిటోరియం కూడా!'అల్లు సినిమాస్' డాల్బీ సినిమా స్క్రీన్‌లో సౌండ్ క్వాలిటీ సూపర్బ్ అని చెప్పవచ్చు. వరల్డ్ క్లాస్ లెవల్ హియరింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ప్రతి చిన్న సౌండ్, బీట్ చాలా స్పష్టంగా వినబడుతుంది. అందువల్ల ఆర్ఆర్ (నేపథ్య సంగీతం) పరంగా ఈ స్క్రీన్ నెక్స్ట్ లెవల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. విజువల్ ఎక్స్‌పీరియన్స్ కూడా సూపర్బ్: ప్రపంచంలోని అతి పెద్ద స్క్రీన్‌లలో అల్లు సినిమా డాల్బీ సినిమా స్క్రీన్ ఒకటి. ఈ స్క్రీన్ సైజ్ 75 అడుగుల వెడల్పుతో ఉంది. ఫ్లాట్ యాస్పెక్ట్ రేషియోలో ఇందులో సినిమాలను ప్రదర్శించనున్నారు. ఇండియాలో ఇంత పెద్ద డాల్బీ సినిమా స్క్రీన్, హైదరాబాద్‌లోనూ ఇంతకు ముందు లేదు. డాల్బీ సినిమా డిజైన్ ప్రమాణాల ప్రకారం... డ్యూయల్ డాల్బీ విజన్, 6ఖ లేజర్ ప్రొజెక్షన్ సిస్టమ్ కలిగి ఉంది. ఎక్స్‌ట్రీమ్ బ్రైట్ నెస్, డీపర్ బ్లాక్స్, రిచ్‌లీ వైబ్రెంట్ కలర్స్‌తో ఈ సినిమా హాలులో విజువల్ క్వాలిటీ కూడా ది బెస్ట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని చెప్పడంలో సందేహం అవసరం లేదు.ఫ్లాగ్ షిప్ డాల్బీ సినిమా స్క్రీన్ కాకుండా 'అల్లు సినిమాస్'లో మరో మూడు స్క్రీన్‌లు ఉన్నాయి. వాటిలో బార్కో 4ఖ లేజర్ ప్రొజెక్షన్, డాల్బీ అట్మోస్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. ఆ మూడింటి సీటింగ్ కెపాసిటీ 717 సీట్లు.

## డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా

# సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను
సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.



# 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్‌పై భారీ అంచనాలు




రెండు తెలుగు రాష్ట్రాల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకు ఎన్ని ఫ్లాప్ సినిమాలు వచ్చినా సరే, ఒక మంచి సినిమా పడితే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావం చూపుతుందో 2012లో వచ్చిన 'గబ్బర్ సింగ్' సినిమా నిరూపించింది. దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రం పవన్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో మరోసారి 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రం విడుదల విషయంలో అనుకున్న దానికంటే కొంత ఆలస్యం జరిగింది. దీంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కొన్ని పాటలు విడుదలయ్యాయి. అయితే 'గబ్బర్ సింగ్'లో వచ్చిన ప్రతి పాట మాదిరి భారీ స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ మాత్రం రావడం లేదు. కొన్ని పాటలకు మిక్స్‌డ్ టాక్ మాత్రమే రావడం గమనార్హం. దీంతో ఇప్పుడు సినిమా హైప్‌ను మళ్లీ పెంచే బాధ్యత ట్రైలర్‌పై పడిందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం అభిమానులంతా కూడా 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' ఫస్ట్ గ్లింప్స్ మాదిరిగా మాస్ ఎలిమెంట్స్‌తో కూడిన ట్రైలర్ వస్తే, ఒక్కసారిగా సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయ్యే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించే బాధ్యత మొత్తం దర్శకుడు హరీష్ శంకర్ మీదే ఉందని చెప్పవచ్చు. గతంలో 'గబ్బర్ సింగ్' టీజర్ కూడా చిన్న చిన్న డైలాగ్‌లతోనే భారీ సెన్సేషన్ సృష్టించింది. అదే మ్యాజిక్‌ను ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్‌లో కూడా రిపీట్ చేయగలిగితే సినిమా విడుదలకు ముందే భారీ మైలేజ్ దక్కే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, ఇప్పటికే భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ సినిమా ట్రైలర్‌కు ముందు పెద్ద సవాళ్లు ఉన్నాయని చెప్పాలి. ట్రైలర్ ఎలా ఉంటుందో, అది అభిమానులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో అన్నది ఇప్పుడు అందరిలో ఆసక్తిగా మారింది.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్




దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ
## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.


# సోమవారం16న ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 14 (విజన్ ఆంధ్ర)ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు ఐడిఓసి లో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని, ఇట్టి విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడని తెలిపారు.

# గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




గద్వాల మార్చి 14 (విజన్ ఆంధ్ర)గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరైనారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ బందోబస్తుతో కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సీఎం ఆశీర్వాదం తీసుకున్నారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించారు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 14,(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. శుభ్రత పనులు, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, త్రాగునీటి సరఫరా, ఇతర అన్ని అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 55 వ డివిజన్ కార్పొరేటర్ గాండ్ల సత్యమ్మ, కమిషనర్ అన్వేష్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఆశీర్వాదాలు తీసుకున్న వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ మార్చ్14:( విజన్ ఆంధ్ర):తన పుట్టినరోజు సందర్భంగా, శనివారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశాంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆకాంక్షించారు. అదేవిధంగా వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# టీ.జీ.టీ. డబ్ల్యూ. ఆర్. డిగ్రీ కాలేజ్ (బాయ్స్), బోథ్ అధ్యాపకుడు నరోటే ప్రీతమ్ డేటా సైన్స్ విద్యార్థుల కోసం పుస్తక రచన

## – అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 14, (విజన్ ఆంధ్ర) ప్రాబ్లం సాల్వింగ్ పైతాన్ ప్రోగ్రాం అనే కొత్త అకాడెమిక్ పాఠ్యపుస్తకాన్ని టీ.జీ.టీ. డబ్ల్యూ. ఆర్. డిగ్రీ కాలేజ్ (బాయ్స్), బోథ్, ఆదిలాబాద్ లో డేటా సైన్స్ విభాగానికి చెందిన నరోటే ప్రీతమ్ రచించారు... జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఆ పుస్తకాన్ని విడుదల చేశారు.. డేటా సైన్స్ విద్యార్థులకు సమస్యల పరిష్కార నైపుణ్యాలు మరియు పైథాన్ ప్రోగ్రామింగ్‌లో పటిష్టమైన అవగాహన కల్పించడమే ఈ పుస్తక లక్ష్యం. ఈ పుస్తకాన్ని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శివ కృష్ణ ఎం., కళాశాల అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్, నరోటే ప్రీతమ్ చేసిన విద్యా సంబంధిత కృషిని అభినందించి, అభ్యుదయకరమైన ఇలాంటి మరిన్ని పుస్తకాలు భవిష్యత్తులో వెలువడాలని



ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. శివ కృష్ణ ఎం. మరియు ఇతర అధికారులు కూడా రచయిత కృషిని ప్రశంసించారు, ఈ పుస్తకం డేటా సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ చదువుతున్న తెలంగాణలోని అందరు విద్యార్థులకు అంతటా ఉపయోగపడుతుందని రచయిత నరోటే ప్రీతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కళాశాల అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 14 (విజన్ ఆంధ్ర)జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని, సిలిండర్లను ఎవరైనా బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు, సివిల్ సప్లై, తదితర శాఖల అధికారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలు, పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 11 గ్యాస్ ఏజెన్సీ లు ఉన్నాయని, గృహ సంబంధ వినియోగదారులకు సరిపోయే సిలిండర్ లు ప్రస్తుతం నిలువ ఉన్నాయన్నారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ




జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటారని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, పలు గ్యాస్ ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో గృహ అవసరాలతో పాటు విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, చమురు కంపెనీల సేల్స్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రతిరోజూ బుకింగ్, సరఫరా వివరాలపై నివేదిక సమర్పించాలని డీలర్లను ఆదేశించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, వసతి గృహాలు, అనాథ శరణాలయాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టేందుకు పౌర సరఫరాల అధికారులు, డి.టి.లు, ఎస్.ఐ.లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసులు నమోదు



చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సకాలంలో డెలివరీ అందాలని, డెలివరీ బాయ్స్ సిలిండర్లను దారి మళ్లించకుండా డీలర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే, సిలిండర్లలో గ్యాస్ తూకం కచ్చితంగా ఉండాలని, తూనికల కొలతల శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల నిల్వలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సురేందర్, అటవీశాఖ అధికారులు ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సైబర్ నేరాలకు ఆతిథ్యమవుతున్న థర్డ్ పార్టీ అప్లికేషన్లు.**

**డాటా చోరీ, బ్లాక్మెయిలింగ్, మొబైల్ హ్యాకింగ్, సోషల్ మీడియా హాకింగ్ కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు.**

**సైబర్ నేరాలకు వెంటనే 1930కు సంప్రదించాలి.**

**ఈవారం జిల్లాలో 14 ఫిర్యాదులు నమోదు.**

**జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ.**

**ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో "ఖాకీ కిడ్స్" ద్వారా అవగాహన కార్యక్రమాలు**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 14, (విజన్ ఆంధ్ర): భారతదేశంలో సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. అప్రమత్తతోనే, అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లాలోని సైబర్ బృందాలచే ప్రతి పోలీస్ స్టేషన్ల వారిగా నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఖాకి కిడ్స్" అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న



సందర్భాలపై వివరణను అందించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ముఖ్యంగా థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చోరీకి గురవుతుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పాల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియోగాన్ని నిరోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసుకోకుండా ఉండాలని తెలిపారు. ఈ అప్లికేషన్లలో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏపీకె ఫైల్స్ ఉంటాయని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా నందు జాబ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హోం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ లతో సందేశాలతో కూడిన ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమాజంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువతను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుంటారని తెలిపారు. సమాజంలో అధికారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు.

జిల్లాలో నమోదైన పలు సైబర్ క్రైమ్ వివరాలు

ఆదిలాబాద్ పట్టణంలోని ఒక బాధితుడి మై ఫినో బ్యాంక్ ఆప్ ద్వారా 5500 థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగించడం వల్ల పోగొట్టుకోవడం జరిగింది.

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఒక మహిళకు ఇన్స్టాగ్రామ్ నందు పార్ట్ టైం జాబ్ అంటూ చిన్న మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మహిళ వద్దనుండి 17300 రూపాయలను మోసం చేయడం జరిగింది.

నాగ్పూర్ కు చెందిన మహిళకు ఫోన్ ద్వారా మాయమాటలు చెప్పిన కేటుగాళ్లు మహిళ అకౌంట్ నుండి దాదాపు 70 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది.

నేరడిగొండకు సంబంధించిన వ్యక్తికి ఎస్బిఐ నుండి ఫోన్ చేస్తున్నా మీ ట్రాన్సాక్షన్ లేట్ అయింది మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలియజేయగలరు అంటూ నమ్మించగా బాధితుడు వివరాలు చెప్పడంతో 50 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

నేరేడిగొండ మహిళ స్క్రీన్ షేరింగ్ ద్వారా మోసగాళ్ల చేతిలో మోసపోయి దాదాపు లక్ష రూపాయలు మోసపోవడం జరిగింది.

# ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 14 (విజన్ ఆంధ్ర):నూజ పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. శనివారం భువనగిరి పట్టణంలోని గంజ్ హై స్కూల్, భువనగిరి లోని ప్రభుత్వ బాలుర పాఠశాల , భువనగిరి లోని విజ్ఞాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు విద్యార్థులు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, భద్రతా చర్యలు , మెడికల్ సిబ్బంది ,తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబుకు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పరీక్షా కేంద్రాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు :డాక్టర్ పిడమర్తి రవి



ఏప్రిల్ 14న 3 డిమాండ్స్ తో బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు మరియు సభ నిర్వహిస్తామని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చీఫ్ పాటర్న్ పిడమర్తి రవి, పాట్రన్ సురేందర్ సన్నీ తెలిపారు .ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటల నుండి బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ ఉంటుందని అన్నారు. ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 గజాల ఇవ్వాలని ఎస్సీలకు 20% బీసీలకు 42% ముస్లిం కు గిరిజనులకు 12 శాతం ఇవ్వాలని కోరుతున్నారు సందర్భంగా ఉత్సవాల జయంతి కంపెనీ ప్రకటిస్తున్నాం మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్గా కొండల శ్రీనాథ్ రావు అధ్యక్షుడిగా ఎండి రహీం కన్వీనర్ గా చందు నాయక్ మహిళా చైర్మన్ గా కోట ఉషారాణి కన్వీనర్గా వరలక్ష్మి విద్యార్థి జేఏసీ చైర్మన్గా బోరెల్లి సురేష్ కన్వీనర్గా జోగు గణేష్ యూత్ కన్వీనర్ గా నక్క మహేష్ అధ్యక్షునిగా రింగు రాంబాబు నియమిస్తున్నాం రాష్ట్ర కన్వీనర్లుగా రాజు వికారాబాద్ నక్క రమేష్ పెద్దపల్లి సంపత్ సిటీ కన్వీనర్ గా జెర్రిపోతుల సాయన్న, కో కన్వీనర్లుగా పాలడుగు రమేష్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్ మాదుగుల శివ, పిడమర్తి రాంబాబు, దేవరకొండ నరేష్,

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.